# ఎంజీఐటీ కళాశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**నార్సింగ్, డిసెంబర్ 29 (ఆంధ్రజ్యోతి):** గండిపేటలోని ఎంజీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు అనేక మంది పాల్గొన్నారు. సమ్మేళనంను సీబీఐటీ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ వుండెల మాలకొండారెడ్డి ప్రారంభించారు. మాలకొండారెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమాజ అభివృద్ధికోసం దేశ నవ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. మనం చదువుకున్న చదవును పది మందికి పంచాలన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారికి చదువులు చెప్పిన విద్యార్థులను కలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి, జయశంకర్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువత దేశాభివృద్ధికి పాటుపడాలి

<u>మణికొండ:</u>

యువత దేశాభివృద్ధికి పాటుపడాలని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ), చైతన్యభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ) విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ వి.మాలకొండారెడ్డి అన్నారు. శనివారం గండిపేటలోని ఎంజీఐటీ కళాశాలలో నిర్వహించిన అలూమ్ని (పూర్వవిద్యార్థుల సమ్మేళనం) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. వేలాది మంది యువ ఇంజినీర్లను ప్రపంచానికి అందించిన ఘనత తమ విద్యాసంస్థలకు దక్కుతుందన్నారు. పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధ్యమేనన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జయశంకర్ మాట్లాడుతూ.. అన్ని రకాల సౌకర్యాలతో ఉన్నత అధ్యాపకులతో ఎంజీఐటీలో విద్యాబోధన కొనసాగుతోందన్నారు. కళాశాల విద్యార్థులు ఇప్పటి వరకు సాధించిన విజయాలను ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి వివరించారు. అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



మాట్లాడుతున్న డాక్టర్ మాలకొండారెడ్డి


Sun, 30 December 2018
https://epaper.sakshi.com/c/35324766


# ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి

**నార్సింగి, న్యూస్‌టుడే:** ఇంజినీరింగ్ విద్య పూర్తిచేసిన ప్రతి విద్యార్థి ఏదో ఒక ఉద్యోగానికి పరిమితం కాకుండా పది మందికి ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదిగి, దేశాభివృద్ధికి తోడ్పడాలని ఎంజీఐటీ కళాశాల సలహాదారు, సీబీఐటీ ప్రెసిడెంట్ ఉండేల మాలకొండారెడ్డి అన్నారు. శనివారం గండిపేట మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ( ఎంజీఐటీ) పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మాలకొండారెడ్డి మాట్లాడుతూ.. నాలెడ్జి, నిర్ణయం తీసుకునే శక్తి (డిసిషన్ మేకింగ్ పవర్) చాలా కీలకమైనవన్నారు. పట్టుదలతో శ్రమిస్తే దేనినైనా సాధించవచ్చునన్నారు. ప్రిన్సిపాల్ ప్రొ. జయశంకర్ మాట్లాడుతూ.. ఇలాంటి సమ్మేళనాల వల్ల విద్యార్థులతోపాటు కళాశాల అభివృద్ధికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. అంతకు ముందు పూర్వవిద్యార్థులు తమ, తమ విభాగాలలో అధ్యాపకులను కలుసుకుని చర్చించారు. చాలా కాలం తర్వాత కలుసుకున్న తమ స్నేహితులతో సంతోషంగా మాట్లాడుకున్నారు. ప్రస్తుత విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. కళాశాల అధ్యాపకులు, కన్వీనర్, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న మాలకొండారెడ్డి